To reduce the allotment of Rs. 72,16,08,800 for Medical & Health Services by Rs. 100/-

In-sufficient supply of drugs to hospitals as a result of which patients are forced to purchase medicines from outside.

To reduce the allotment of 72,16,08,800 for Medical Health Services by Rs. 100/-

Failure to develop Primary Health Centres and provide medical care to the rural population.

Sri M. Nagi Reddy;— Sir, I beg tomove:

To reduce the allotment of Rs. 72,16.08,800 for Medical and Health Services by Rs, 100/-

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సదుపాయం కల్పించలేని ప్రభుత్వ పాలసీకి నిరసనగా

To reduce the allotment of Rs. 72,16,08,800 for Medicial and Health Services. Rs. 20

జిల్లా హెడ్ క్వార్టరు ఆసుపత్రిలల్లో కేవలం మూడు మాసాలకే సరిపోవు మందులు సప్లై చేస్తూమిగిలిన రోజుల్లో మందుల కొరత కలిగించే విధానాన్ని ఆరి కట్టి ప్రజలకు వైద్య సౌకర్యం కలిగించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 72, 16, 08,800 for Medical and Health Services by Rs. 100

గ్రామీణ ప్రాంతాలలో పి. హెచ్. సెంటర్సులో అనేక చోట్ల డాక్టర్లు లేనందులకు, గ్రామీణ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు పరిపడు మందులు సప్లయి చేయనందులకు, దోమల బాధ నివారణకు తగు చర్యలు తీసుకోవందులకు, యూ నాఖలోని లంచగొండి తనాన్ని అరికట్ట నందులకు.

Sri B. Rama Sarma ; Sir I move

To reduce the allotment of Rs. 72,16,08,800 for Medical and Health services by Rs. 100/-

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు లేక పేదలు చుంటి పోయే [illegible]

చున్న డాక్టర్లు అవుతున్నవారు కనీసం ౫ సంవత్సరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే నిబంధన పెట్టి గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయం కలిగించ టంలో విఫలమవుతున్నందున–

Sri P. Sanyasi Rao :—Sir I beg to move

To reduce the allotment of Rs. 72,16,08,800 for Medical and Health Services by Rs. 1/.

పంచాయతీ సమితులలోయున్న పబ్లిక్ హెల్తు సెంటర్సులో సంవత్సరానికి జనాభాను బట్టి మందులు ప్రభుత్వం సప్లయి చేయనందున ప్రజల ఆరోగ్య విష యమై విర్లక్ష్య వైఖరి అనుసరిస్తున్నందున–

Sri C.V.K. Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 72,16,08,800 for Medical & Health Services by Rs. 100/-

The poor and middle class families should be provided with free and good medical treatment.

Mrs Speaker:—Cut motions moved.

(Mr. Deputy Speaker in the Chair)

Sri Syed Hasan (Charminar):—Speaker Sir, it has become customary for us to gather her and speak on the relevant points and not to hear anything from the Minister to satisfy us or the people through us. However this exercise has to be repeated and I am starting with Medical Demand. As you know, there are three methods of treatment which have been accepted in our country. They are Allopathy, Homeopathy, and Indian Medicine. As you are aware due to Moghal patronage and also during the time of Nizam and the Rulers of Hyderabad the Indian Medicine, Unani had flourished and developed to a great extent. Had it been given its due importance it would have served the people, especially the lovers of Uncni method of treatment to the best of its capability. It is being noticed that systematically the Government is going to do away with this method of treatment. would quote certain examples. The Nizemia Medical College was built for the specific purpose of Unani method of treatment. A larger portion of it has been occupied by Ayurvedic hospital. In the beginning it was temporary but now it seems they want to occupy the whole building. A day will come that they will do away with the Unani medicine and occupy the entire building for the Ayurvedic purpose. It remains fact that Indian Medicine and pharmacy it the part of treatment for Unani and Ayurveda. The Herbarium i.e. growing of shurbs and plants for the medical purpose is situated a. Bardari A Baradari 10 crores of valiableland wasacquired andherbarium

plant was being continued there for along time. Baradari being close to the Medical College, the hospital students used to go there. It was a part of their study to see how shrubs are grown and its utilisation for preparing medicines. The skilled and unskilled workers used to stay nearby. It is surprising that this plot of land has been agreed to be surrendered to Infrastructure and another plot of land lesser in area less valuable and with no wuter facility is given. With out seeing whether the land is chemically found suitable or not the harbanium is being shifted to far of place where low paid or unskilled persons would have to go to work. It is difficult for the students also of this Indian Medicine to attend to the work at Khathedhan. There was a separate wing of Unani and Ayurveda for preparing medicines etc. and two different Officers were supervising the preparation, but the Director of Indian Medicine had issued an Office Order No. 1744 Establishment dated 5-12-76 wherein he had specifically mentioned that all the members of the Ministerial staff of the Indian Medicine Pharmacy, both Ayurveda and Unani should be accommodated together in a common or adjoining room. They should work under the immediate supervision of the office Superintendent Sri D. Dayanand. He is an employee of Ayurveda. Similarly in the same office order he had said that all the correspondence going out of the institution should invariably signed and finalised by Medical Officer, Ayurveda. This obviously would have an impact and harrassment to the people of Unani and I think a time would come that the Unani offier whohad to look after the preparation of the unani Medicines wouid be got drid of by such director. Now the Governmcnt had sanctioned six dispensaries for Indian Medicine. Not a single dispensary was allotted to the Unani method of treatment and instead all the six were divided within Homeopathy and Ayurveda. This is a clear proof as to In what direction the Government is thinking about this Unani method of teaching.

In addition to his, Government thas not only did not opened fresh Unani Dispensaries but, on the contrary, Government has ordered for the closure of a Unani dispensary at Markapur in Kurnool District. It was closed because, the Tabib (Medical Officer) was absent for long time. If the Tabib (Medical Officer) was not present for quite a long time, action would have been taken against that Tabib. while posting another Tabib. This was not done. It is a clear indication in what direction the Government is going. Government issued a G.O, (G.O. Ms. No. 1300 bated 27-12-1975) declaring that the first promotion of a Tabib should be Gazetted. This was issued in the year 1975 and it was not implemented so far. 10-30 a.m.

Cenrtal Government had sanctioned huge amounts to start the Post Graduate studies. You will find that Professors, Readers Lecturers were appointed in Ayurvedic and Homeo but not on the Unani side. no appointments were made since 3 years on the unani side.

As you know, the people of old Hyderabad City are lovers of Unani treatment. It is their trudationally old practice. Their menfolk wont allow their women to be examined by men. There are lady-doctors, lady Tabibs and Girl students. All these facilities are available. But as per the instructions of the Superintendent of Ayurveda, the male students were sent to the hospital to attend the pregnant ladies knowing fully well that pregnant ladies should not be attended by male-doctors. They should be attended by lady-doctors only. The result would be known to all of us. This point was brought to your notice last time also.

When Dr. Karan Singh was the Minister for Health at the Centre, he visited almost all the places in the country and finally he recommended Hyderabad for the setting up of a National Institute for Unani. No fool does is it as our Government did. Our Government has turned down that proposal and on the contrary when I put a question on the floor of the House, whether our State Government has rejected the Central Government's proposal, the Minister said that Government of India did not agree for ourproposal to set up a National Institute for Unani at Hyderabad. Wher I had produced the letter written to me by Dr. Karan Singh that this proposal was rejected by our State Government, it was a shock to the Government. They could not find any answer.

ALLOPATHY : The minimum qualification in allopathy for practice is M.B.B.S. It is being accepted by the Indian Medical Council and our State Medical Council. Only after they are registered they are eligible for practice. But we find now a-days, in rural areas, 50% doctors are village teachers and 10% are gold smiths who are practising. No action has been taken against them inspite of repeated complaints. I will give some instances. When I had been to these places, I found, in Gazwel Taluk of Medak District, one Mr. Venkat Reddy is practising as Doctor. He passed only 7th class. He is doing the profession for the last 20 years. He is commonly known as 'Doctor Venkat Reddy'. He gives only glucose salaine. He does this, opposite to this shop on the road side without any anti-septic measures. He killed many patients. No action was taken against him.

Similarly, there are two more practioners. One is Dr. Subba Rao He is in Medak Taluk. He has got no qualification. He feeds local politicians. Though this was reported to the District Medical Officer,

no action was taken against him. Another one is Dr. Madhu. He is in Nizampet village. He is running a Nursing Home. He has no qualification in medicine and even academic qualfication but also he is not having. Dr. Raza is a School Master in Medak District. He has got regular clinics in different places. There he is running a regular clinic and no action has been taking against him. In kalwakurthy, there is another Doctor by name Dr. Rajput. He is also runing a Nursing Home without having any qualification Mr. M. A. Rasheed is another unqualified Doctor who is also running a clinic and he is also permitted to run his clinic.

Compounders are also doing the practice and there is no check over them. The present Compounder at Gajvel Civil Hospital was transferred because he was there for over 12 years but he managed some how or other that the transfer order were cancelled and he is continuing there till to-day.

Why I am mentioning all these things here is, you would appreciate that on one side there is unemployment 4,000 Doctors are unemployed and on the other side these quackes are being allowed to practice. You can put a been on these private practitioners, I have quoted one district that is Mahboonagar. If you go to other districts, you will find that in almost all the villages, taluk headquarters, these quackers are existing. If you can these quackers from practice, then everything would be alright. Every person having M. B., B. S., qualification would be in Government Service or in other earn him lively ly hood by practising privately, if you implement my suggestion. To have his more earning, qualified Doctor would like to go to villages or taluk head-quarters. Because in view of specialiles and super specililies is keen. I hope Government will give a serious thought to this to do away with these quackers.

NON-TEACHING :—Consent had been obtained from the Doctors whether they would like to remain in teaching side or in non-teaching side. It is a wrong thing on the part of the Government. Government would have shown the draft rules to the Doctor or to the office bearers of their Association. Had the rules been shown to them, they would have taken correct stand whether they should continue in teaching side or in non-teaching side. But this has not been done by the Governement and with the result some of the Doctors have gone to the Court against the order of the Government. This sort of high handedness would result in despondence among the medical practioners.

OPEN-HEART SURGERY :—I also congratulate the Doctors who have performed this open heart surgery. But the question is, you have converted the Nizam orthopaedic Hospital into a Speciality. For this

conversion,the Government have spentRs.2.26 crores.What was the need for such conversion? when this sort of open heart surgeries were performed at Gandhi Hospital. What was the need for this conversion? obviously, it is very clear that the money spent on equipment was very huge amount, On one operation, they have spent Rs. 2,000 for this operation they have purchased 15 bottles of blood equipment was purched at a cost of Rs. 7 lakhs. It was misused of power as in the presence of the Superspceciality Hospital depriving the needs of the others such bears of the Superintendent of that Hospital. That -expenditure was incurred that is the reason who he has purchased that equipment at a cost of Rs. 7 lakhs. When you are shifting all the specialities for on theh Osmania is a speciality Hospital, why this should be continued at Hospital and new machinery purchased ?

10-40 a.m. The second point is whether the specialist is out of country who are know for this open heart surgery were called at the time of this operation, I want to know. Whether the Medical Council had opined that conditions in this particular hospital were good to perform such operations? These are points on which the Government has to reply. You had spent Rs. 2,000/- on one operation, out of the regular budget amount and you hed spent Rs. 7 lakhs for buying the equipment What about those patients who are dying due to non-availability of blood in hospitals? Operations could not be performed because of shortage of blood. There are no such facilities in the district hospitals. To save one life, you have spent such a huge amout; but with this amount, you could have saved so many lives. That is my point. Why this facility is not provided in other hospitals? For scissorian operation, opthalmic hernia, intestine obstruction, we need so many facilities but no facilities are provided in most of the hospitals. Whenever there is necessity, they say X-Ray machine is out of order or the film is not available or the competent Radiologist is not there; transmission se is not available etc. Inrural areas, hospitals are accommodated in cow-sheeds or in Travellors Bungalows. In Gazwel Taluk, the hospital is accommodated in cow-shed and in some other place, it was in Travellors' Bungalow. Even the Primary Health Centre, in Gazwel, is located in a cow-shed. You have spent Rs. 7 lakhs for the purchase of equipment. Have you spent Rs. 5 lakhs, you would have constructed number of pucca hospitals in each district. This is the point that has to be considered by you.

Community Health Workers :—It is a mere waste because you are again encouraging quackery. Because for 7th Class passed persons after giving a week's training, you are giving them medicines and sends, [illegible] to rural areas to attend the needy people, This is one sort of encouraging quakery. Already Health visitors are getting their

salaries without doing any work. If the Govt is so much keen to encourage quackery take work from them. "Bare Foot Doctor"

Malaria :— 50 per cent of fever cases are due to malaria. The Minister for Health and Medical is concentrating on Community Health Workers, But nothing has been done to eradicate malaria.

Transfers and Postings :- In our state, it has become an established fact that doctors are transferred frequently. I give a specific instance how doctors are transerred frequently. One Dr. Vishwanatham was called from the United States of America because he is supposed to be the specitlist in open hear surgery, He came here. He was given postings in the Osmania Hospital. But the incumbant, in whose place, this doctor was given postings tried through the Chief Minister and succeeded in cancelling the orders of his transfer. Then, again the specialist Doctor was posted to T. B. Hospital, in place of an eminent thorasic surgeon who performed number of operations with great skill. Here the affected Surgeon is Dr. Nayeem who, because of his personal reasons, applied for leave. Dr. Vishwanatham who was receiving laurels from the Minister for Health and Medical, wanted to go back to U. S. A. with in 2 months of his service here. There are specific instructions from the Government that no specialist should be allowed to go out side the country but he was again permitted to leave country. Dr. Nayeem should have been given posted back to T.B. Hospital, but he was not given posting orders because he happend to be a muslim ; and he has no god-fateher. Had he belonged to the community of Health Minister or the ruling community things would have been different. In the case of Dr. Jaswant Rao and Dr. Ramchandran what happened? Dr. Ramachandran was transferred five or six times from Hyderabad. He caught hold of some Members and Ministers who prevailed on the Minister and then for the Minister there was no other way except to retain him in the city. The Minister had bowed before them.Why this situation has arisen ?Because the Govt. encourage persons going by community and not by virtue. This is a horrible situation which has to be condemend.

Dr. Sukla is a D. P. H. He came from England. He is in the Assistant Surgeon rank. He wanted a posting. There was a vacancy in Osmania Hospital. He wanted to go there. But a person not qualified for that post was posted because he happened to be a close associate of the Minister. Like that Dr. Sultan was given postings at Mental Hospital, Hyd'bad. There is another example of Dr. Dutt and Dr. Sivaramappa. The former wanted to stay in Hyderabad and

the latter in Kurnool. But the Minister wanted to disturb them. Dr. Dutt represented them since his son was studying in Hyderabad, he might me allowed to stay in Hyderabad. When the Minister was resti ıg in Ooty, the Chief Minister on their request allowed them to stay at their desired places. All of us know Dr. Nailk He is an eminent and highly qualified capable Doctor. He is a renowned cardialogist Thinking that Dr. Brahmajee Rao's practice will be affiected, Dr. Naik was transfrred from this place and sent to Kurnool. Dr. Naik is Maharastrian thus belongs to lingustic mininty such not knowing Telugu could not be effective in Kurnool, Being eminent Doctor octo so many people were benefited by him here them way is was transferred ? Dr chowdory is a cardiologist in Kurnool Genesal Hospital beeause he wanted a posting to Kakinada and he is a will-to-do man. He speot mony, then immedeately Dr. Chowdary was transsferred to Kakinada, the place of his choice. After this transfer of Dr. Chowdry another, Caridiologist had to be sent. Instead an Assistant, Surgeon, Dr. Naik was sent, through the Government was aware of the fact that Dr. Naik was going abroad in two month's time' The D.M.S. called Dr. Naik and treated him like a scavanger. The previous D.M.S. also used to behave with the Doctor. same way Is this administration? or is it a tamasha freely exhibited to one and all has to be seen ?

For more than two years the posts of professors, civil surgeons in Bio-chemistry we kept unfilled up because there were continuosly four senior persons who were all muslims. Apart from corruption you have communal feelings. Thes are the things which ought to be looked into.

In Mahabubnagar, there were two doctors and both of them were found extremely corrupt. The A.C.B. enquiry is there but nothing is done so far.

5–50 a.m. A person who holds highest post in administration should have the aim and object that all the persons who are part of the administration or who are connected with administration will work as a team and in the interests of the people, But this Minister, after he took over, misbehaved with the doctors in such a dirty manner that it created bad taste and embrassment to the doctors. He called them butchers, he gave them all sorts of degrading names. This sort of harassment is not healthy for a smooth administration. You will remember that Dr. Shiv Reddy who is on eye specialist but was debarred by the Osmania University on charges of corruption lefferred his service for honorary post of Director of Opthalmology and now she is the Director of Opthalmology in the same way, the best teacher and clinician of the state Dr. S.R. Rao had similar offer before retirement for the post of the Director of Teaching. It has not been accepted. Another [illegible] of the Minister's [illegible] could be narrated

by the fact that Dr. S. R. Rao who was a recipient of awards, while he was Superintendent of Osmania Hospital wanted to continue in the room where the earlier Superintendent used to sit. But the Minister day and night telephoned and embarassed that Superintendent and got him removed from that room and it was just to please. Dr. Brahaji Rao. The present incumbent, of the Superintedents post soon afier taking over charge stepped into the same room where Dr. S.R.Rao the superindent used to sit. Yon are the champion of Telangana and this is your behaviour and treatment with them Government recommended Dr.B.K.Naik for National Award to be given on the Independence Day or the Republic Day. Though it remains a fact that he is corruption being established he was forced to resign. Why not Doctor like S.K.Rao be given. If such partisan attitude and communal approach is found in Minister, I am vary sorry to state there is little or no hope that this department will flourish or survive. I know that you will try to be vindictive against certain doctor whose name I have taken But we are here to look after their interests.

శ్రీ కె. కె.వి. సత్యనారాయణ రాజు (యలమంచిలి) :—అధ్యక్ష. ఆరోగ్య శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దులను బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. తాలూకా హెడ్ క్వార్టర్సులో ఉన్న ఆసుపత్రులను చిన్నచూపు చూస్తున్నారు. వాటిలో ఏ విధమైన పరికరాలు, మందులు లేకుండా వాటిని నెగ్లెక్టు చేస్తున్నారు. అందువల్ల ప్రతి తాలూకాలో ఉన్న మారుమూల పల్లెలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వం ఎంత పేరు పెద్ద పట్టణాలలో ఉన్న ఆస్పత్రుల పైననే దృష్టిని కేంద్రీకరిస్తున్నది. ఈ పల్లె ప్రజల అవసరాలు కూడా తీర్చాలనే మనస్తత్వం అలవడ లేదు. ఎలమంచిలీలో ఉన్న ఆసుపత్రిలో మందులకు ఇచ్చే గ్రాంటు ఇన్ పేషెంట్సుకే చాలడం లేదు. అవుట్ పేషెంట్సకు మందులు దొరకడం లేదు. అవుట్ పేషెంట్సు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నారు, దానికి అనుగుణంగా తాలూకా ఆసుపత్రులలో మందుల గ్రాంట్సు కూడా పెంచకపోతే డాక్టర్లు ఎలా పని చేస్తారు. కనుక తాలూకా ఆసుపత్రుల మీద కూడా కొంచెం దృష్టి సారించాలని, వాటికి ఆవసరమైన మందులు, పరికరాలు పంపకూర్చాలని కోరుతున్నాము. విశాఖపట్టణంలో ఉన్న కె. జి. ఆసుపత్రికి పెద్ద చరిత్ర ఉంది. మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పటి నుంచీ కూడా అది చాలా పురాతనమైన ఆసుపత్రి. అటువంటి ఆసుపత్రి ఈనాడు నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుగా తయారవుతున్నది. ఆ ఆసుపత్రి రోజురోజుకు దీజనరేటు అవుతున్నది. ఇక్కడ ఉన్న ఉస్మానియా ఆసుపత్రికి గాని, గాంధి ఆసుపత్రికి గాని, నీలోఫర్ ఆసుపత్రికి గాని ఎంతెంత గ్రాంట్సు ఇస్తున్నారు. ఈ కె.జి. ఆసుపత్రికి ఎంత గ్రాంటు ఇస్తున్నారు. ఉత్తరాంధ్ర పక్కాయ జిల్లాలలో ఈ ఆసుపత్రి ఎంతో ప్రసిద్ధి చెందినది. గుంటూరు జిల్లా మరి శ్రీకాకుళం అన్ని కోస్తా జిల్లాలవారు అక్కడికి వచ్చి వైద్య సదుపాయం పొందుతూ ఉంటారు. ఆలాంటి కెజి ఆసుపత్రిని ఈనాడు ఎంతో అశ్రద్ధ చేయడం ఎంత విచారకరమైన విషయం. ప్రభుత్వం కొంచెం పరిశీలన చేయాలని కోరుతున్నాను.

అక్కడ ఉన్నటువంటి ఎఫిసియంటు డాక్టర్లనందరినీ ట్రాన్సఫరు చేశారు. ఉదాహరణకు ఫిజీషియన్ కొప్పర్తి కృష్ణమూర్తి గారిని ట్రాన్సఫరు చేశారు. అలాగే పాల పరమేశ్వరరావు గారిని, శ్రీనివాసులరెడ్డి గారిని కూడా ట్రాన్సఫరు చేశారు. సర్జికల్

11·00 a.m. సైడు డాక్టరు లేరు. మొత్తము హాస్పిటలు ఆధ్వాన్నమైన పరిస్థితిలో ఉంది. మీరు లాంగ్‌స్టాండింగు డాక్టర్సును ట్రాన్సఫరు చేసినప్పుడు, 6, 7 సంవత్సరాలు వీరు ఉన్నారని చేసినప్పుడు ఈ సిటీలో 15, 20 సంవత్సరాల నుంచి ఉన్నవారిని ఎందుకు ట్రాన్సఫరు చేయరుఁ ఈ రూలు వారికి వర్తించదా అని నేను అడుగుతున్నాను. లాంగ్‌స్టాండింగు డాక్టర్లను ట్రాన్సఫరు చేసినప్పుడు ఇక్కడ ఉన్న ఎఫిసియంట్ ఫక్టర్లను అక్కడికి ట్రాన్సఫరు చేయవచ్చుగదా. ఇక్కడ 15. 16 సంవత్సరాల నుంచి పని చేస్తున్న డాక్టర్లను గాంధీ హాస్పిటలు నుంచి, ఉస్మానియాకు, ఉస్మానియా నుంచి నీలోఫర్ హాస్పిటలుకు, నీలోఫరు హాస్పిటలు నుంచి గాంధీ హాస్పిటలుకు మారుస్తున్నారే తప్ప బైటకు మార్చడంలేదు. ఈ రూలు ఇక్కడ ఉన్న డాక్టర్లకు వర్తించదా అని నేను అడుతున్నాను. అందుచేత దయచేసి ఎఫిసియన్సీని మీరు కాపాడాలి. మీరు కేవలం స్టేటు హెడ్‌క్వార్టర్సులోనే అన్ని సదుపాయాలు ఉండాలంటే వారిని కదపకుండా స్టాగ్‌నేట్ చేసి జిల్లా కేంద్రాలలోనూ, తాలూకా కేంద్రాలలోనూ ఎఫిసియెంటు డాక్టర్లను లేకుండా చేస్తే అది మనము ప్రజలకు అపకారం చేసినట్లేనని, ఎఫిసియెంటు డాక్టర్లను అన్ని చోట్ల ఉంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను విశాఖపట్టణం కె. జి. హెచ్ లో ఎక్స్‌రే ప్లాంటు సరిగా పనిచేయడం లేదు. పాడయినవి బాగుచేయడం జరగదు. ఉదాహరణకు ఒకటి చెపుతాను. ఇక్కడ హాస్పిటల్లో పరికరాలు లేక అక్కడి డాక్టర్లు అమెరికన్ నర్సింగు హోమ్‌కి వెళ్లి చెక్ చేయించుకుంటున్నారు. అటువంటి పరిస్థితులు అక్కడ వున్నాయి కాబట్టి మంత్రిగారు దయచేసి ఏదో యమ్. ఎల్. ఏ. చెపుతున్నాడు కక్ష పెట్టుకొనే పద్ధతిలో గాక ప్రజలయొక్క ఆరోగ్య పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఇవన్నీ చూడమని వినమయపూర్వకంగా కోరుతున్నాను. ఇక డాక్టర్లను వారి నేటివ్ తాలూకాలలోనే వేయాలనే నిబంధనను మళ్లా పెట్టారు. దీనివల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. వారు ఇంటిపనులు, స్వంత పనులు చేసుకుంటూ హాస్పిటలు పని నెగ్లెక్టు చేస్తున్నారు. ఇదివరకు ప్రభుత్వము ఇది పాటించలేదు. ఇప్పుడు వారిని స్వస్థలాలలోనే వేస్తున్నారు. ఇది మంచి సాంప్రదాయము కాదు. పాత పద్ధతినే తీసుకొని వ్యవ్రగామాలలో వేయకుండా కొంత దూరములో వేస్తే బాగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఇక డాక్టర్లను ప్రైవేటు ప్రాక్టీసు చేసుకోడానికి మీరు ఎందులకు ఎలా చేశారని వేము ప్రశ్నిస్తున్నాము. దీనివల్ల చాలా అనర్థాలు ఉన్నాయి. ఇప్పుడు ధర్మాసుపత్రిలో, ప్రయివేటు ప్రాక్టీసు ఎలా చేయడంవల్ల పేషంటు డాక్టరు ఇంటికి వెళ్ళి 50 రూపాయలు ఇవ్వేగాని బెడ్ దొరికే పరిస్థితి లేదు. మనలాంటి వారు ఎలాగైనా చేయించుకోగలము. ఇది పేద ప్రజలకు సంబంధించిన విషయము. ఎంతమంది 50 రూపాయలు ఇచ్చి ఎడ్మిషను పొందించగలరు. ఇది సామాన్య వర్గాలు భరించలేరు. ఇది వారికి సాధ్యమయ్యే పని కాదు. ఆ పద్ధతిలో వైద్యము చేయించుకోలేరు. అందుచేత దయచేసి ప్రైవేటు ప్రాక్టీసు మీరు కొంచెము తగ్గించాలని, డాక్టర్లకు కూడా వీధివారికి సర్వీసు చేయాలనే నిర్బంధము కలుగచేయాలని

కోరుతున్నాను. వారికి ప్రైవేటు ప్రాక్టీసు వల్లనే ఆదాయం 4, 5 వేలు వస్తుంది, గవర్నమెంటు జీతము చాలదన్నప్పుడు వారు రిజైనుచేసి ప్రైవేటు నర్సింగు హోము పెట్టుకోడానికి ఏమీ అభ్యంతరము ఉండకూడదు. గవర్నమెంటు సర్వీసులో ఉన్నంత కాలము డాక్టర్లకు అందరికి సమానంగా వైద్య పదుపాయాలు కలుగచేసే మన కర్తవ్యము ఉండాలి. అటువంటి పరిస్థితులు మనము కూడా కలుగచేయాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ మొగల్ షయిపుల్లాబేగ్ (పీలేరు) :—గౌరవనీయులైన ఆరోగ్యశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఆరోగ్య, వైద్య శాఖ డిమాండ్లను హృదయ పూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. వారు సూచించినట్లుగా ఆసుపత్రిలై తేనేమి, పడకల సంఖ్య అయితే నేమి ఎక్కువచేశారు. ఆ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకున్నందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఇంకా వారు ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మనము హాస్పిటల్సు కోసం ఎంతో ఖర్చుపెడుతున్నా బీద ప్రజానీకం దగ్గరకు వచ్చేటప్పటికి వారికి మందులు సక్రమంగా చేరుతున్నాయా అని ఆలోచిస్తే సక్రమంగా చేరడం లేదని నేను గట్టిగా చెప్పగలను. ఎందుకంటే మనము డ్రగ్ ఇండస్ట్రీ ఒకటి ప్రారంభిస్తే ఎక్కువగా మందులు ఉత్పత్తి చేయవచ్చు. ఇలాంటివి ఉత్తర ప్రదేశ్‌లోనూ, బీహారులోనూ, మధ్యప్రదేశ్‌లోనూ ఉన్నాయి. మనకు ఇటువంటిది లేదు. మనము ఎప్పుడూ తక్కువ ధర మందు తీసుకొని 4 రోజుల్లో తగ్గిపోయే జబ్బుకు 20 రోజులు మందు ఇస్తున్నాము. కేవలం ఇటువంటి మందులవల్ల వారంరోజుల లోపల హాస్పిటల్ నుంచి డిస్చార్జి అవ్వవలసిన మనిషి 15 రోజులకు కూడా డిస్చార్జి అవడంలేదు. అలా కాకుండా మంచి మందులు ఇస్తే వారం రోజుల లోనే డిస్చార్జి చేయవచ్చు. ప్రభుత్వానికి కూడా వ్యయము లేకుండా పోతుంది. అందుచేత డ్రగ్ ఇండస్ట్రీ ఒకటి స్టార్టు చేయాలని కోరుతున్నాము. మనము ప్యామల్ పాక్సు లేకుండా చేశాము. దానికి వారిని అభినందిస్తున్నాము. మలేరియా ఎక్కువగా వస్తోంది, దీనిని నిర్మూలించడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే రకంగా 30-బెడ్‌ల హాస్పిటల్‌లో కొన్నిటి రికమండేషను ప్రకారం 4 పడకలకు ఒక నర్సును నియమించవలసి యున్నది. ఇప్పుడు 2, 3 నర్సులు మాత్రమే ఉంటున్నారు. 8 మంది నర్సులు ఉండాలని నేను మనవి చేస్తున్నాను. ఎక్స్‌రే ప్లాంటు కూడా పెట్టాలని మనవి చేశాను. మరల ప్రభుత్వం వారి దృష్టికి మీ ద్వారా తెస్తున్నాను. ఇప్పుడు టెక్నికల్ డాక్టర్సును ఎడ్మినిస్ట్రేషనులో వేస్తున్నారు. ఎడ్మినిస్ట్రేషనులో ఎవరయినా ఉండవచ్చు. శాంతినారాయణ మాధుర్ గారు మంచి ఫిజీషియన్; ఎక్సపర్టు డాక్టరు. లింగము సూర్యనారాయణ గారిని, భాస్కరరెడ్డి గారిని కూడా ఎడ్మినిస్ట్రేషను డిపార్టుమెంటులో వేశారు. ఒకవేళ వీరు ఇందులో ఉన్నా కొంత వరకు మెడికల్ ఇనిస్టిట్యూషన్సులో క్లాసులు తీసుకొని స్టూడెంట్లకు శిక్షణ ఇచ్చే ఏర్పాటు చేయాలని వేను హృదయ పూర్వకంగా మంత్రిగారిని కోరుతున్నాను. దాని వల్ల వారికి ఉన్న నాలెడ్జి, అనుభవము ఉపయోగించవచ్చు. వైద్యములో మన స్టాండర్డ్ పైకి రావాలంటే

చెక్నికల్ డాక్టర్లు కొన్ని క్లాసులు తీసుకొని ట్యూషను ఇవ్వాలని కోరుతున్నాను. నేను ఇదివరకు చిత్తూరు జిల్లా హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రి గురించి చెప్పాను. కాని ఏ విధమైన చర్య తీసుకోలేదు. ఇండియన్ మెడికల్ కాలేజి మన రాష్ట్రములో ఒకటే ఉందని అనుకుంటున్నారు. చిత్తూరు జిల్లాలలో ఒక దానిని ఏర్పాటు చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మాది చాలా వెనుకబడిన జిల్లా. చిత్తూరు, కడప హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రులలో పడకల సంఖ్యలో అయితే వేమి, వైద్య సౌకర్యాల విషయంలో అయితేనేమి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను. ప్రతి రెవిన్యూ ఫిర్కాలో కూడా ఒక ఆసుపత్రి ఉండాలి. కొన్ని చోట్ల ఆసుపత్రులలో డాక్టర్లు లేరు. నిరుద్యోగులైన డాక్టర్లు సుమారు 3, 4 వేలు ఉంటారనుకుంటాను. వారికి బయటకు పోవడానికి అవకాశాలను కల్పించాలని కోరుతున్నాను. వారి యొక్క పరిస్థితి ఆలోచించి వారికి ఉద్యోగావకాశములు కలుగ చేయాలని కూడా కోరుతున్నాను. గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు అక్టోబరు 2 మంచి ఒక స్కీము ప్రారంభించబోతున్నారని చెపుతున్నారు. దాని యొక్క వివరాలను తెలుపమని మంత్రి గారిని కోరుతున్నాను. చిత్తూరు జిల్లా తమిళనాడు బార్డరులో ఉన్నది. ఇక్కడ జిల్లా హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని నేను మీదృష్టికి తెస్తున్నాను. తప్పని పరిగా ఇండియన్ మెడికల్ కాలేజీ కూడా చిత్తూరులోనే ఏర్పాటు చేస్తారన్న సంపూర్ణమైన విశ్వాసము నాకు మంత్రి గారి పైన ఉన్నది, అందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు జూనియర్ డాక్టర్లు కొంత మంది వారి డిమాండ్లు గురించి సమ్మె చేస్తున్నారు. మంత్రిగారు వివరంగా చెప్పారు. మనకు ఏదైనా జబ్బు వస్తే డాక్టర్ల దగ్గరకు పోతాము. వారు అన్ని పరీక్షలు చేస్తారు. జబ్బు లేదంటారు. రోగి బాధ పడుతూనే ఉంటాడు. ఆ రకంగా మనము డాక్టర్ల దగ్గరకు పోతున్నాము. వారికి ఏదైనా కష్టసుఖములు ఉన్నప్పుడు మనము ఆలోచన చేసి చూడాలి. ఇతర రాష్ట్రాల కన్నా మనము ఎక్కువగానే ఇస్తున్నామని చెప్పారు. వారి డిమాండ్ల గురించి మనము పైనంత వరకు చూడాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతూ వారు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారని వారి వేతనాలను కొంతవరకు ఎక్కువ చేయాలని నేను మనవి చేస్తున్నాను. వారి యొక్క ట్రైనింగ్ వెంటనే ఆపేట్లు చూడాలని కోరుతున్నాము. నేను యీ పూ
11-10 a.m. దర్భంతో ఎక్కువ సైమం తీసుకోదలచుకోలేదు. ప్రజా ఆరోగ్య వైద్య శాఖ చాలా ముఖ్యమైనది. ప్రతి రెవిన్యూ ఫిర్కాకు ఒక హాస్పిటల్ యుండేట్లు, మెడికల్ కాలేజి యుండేట్లుగా చేయాలని కోరుతున్నాము. ప్రతి డాక్టరుకు, వర్కుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాము. అంతేగాక, డ్రగ్ ఇండస్ట్రీ చాలా ముఖ్యమైనది. ఇది ఉన్నవ్వాడే రోగులకు వ్యాయం చేయడానికి వీలవుతుంది. డ్రగ్ ఇండస్ట్రీస్ స్టార్టు చేయాలని, డి. యం. అండ్ హెచ్. వారికి చెందినటువంటి యింకా ఎక్కువగా అధికారాలు యిచ్చి, 22 వేల రూ. ల వరకు మందులు కొని, యిచ్చేందుకు అవకాశం కల్పించాలి. అప్పుడే మీరు పైన్స్, షార్టేజులు మంచిగా

కావడానికి అవకాశం వుంటుంది. అట్లాగే కాలేజ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ చిత్తూరులో ఏర్పాటు చేస్తున్నట్లుగా మంత్రిగారిని ఎనౌన్స్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం).—అధ్యక్ష ఆరోగ్య వైద్య శాఖ బడ్జెట్ ప్రవేశపెట్టారు. దేశంలో ఆరోగ్యం ఎలా వుందో మనకందరికీ తెలుసు. ఎక్కడ చూసినా అనారోగ్యం, మందుల కల్తీ. ఈ పద్దును చదివేటప్పుడు మనకు స్ఫురించేవి యివే. తక్కిన విషయాలలోకి వచ్చినప్పుడు. మనం చూడవలసినది— జిల్లా కేంద్రాలలో వున్న హాస్పిటల్స్: ఇప్పుడు కొంత అభివృద్ధి కనబడుతున్నది. కాని, అది పూర్తిగా అభివృద్ధి అనుకుంటే కూడ పొరబాటే అవుతుంది, మంత్రిగారికి యిష్టమైన డాక్టరును ట్రాన్స్‌ఫర్ చెయ్యగలరు; మంత్రిగారికి యిష్టం లేని డాక్టరును—అత డెంత మంచి వాడయినప్పటికి—వారికి యిబ్బంది వున్నా కూడా చూపే పరిస్థితి లేదు. అందుచేత, అడ్మినిస్ట్రేషన్ విషయంలో కొంత ఆలోచనా విధానం మారకపోతే,—క్రింది వారు ఒకటి చెబితే పైవారి బుర్రలలో యింకొకటి వుంటే అడ్మినిస్ట్రేషన్‌లో బొందిక అంటూ వుండదు, అందువలన దీనిని కూడా మంత్రిగారు చాలా జాగ్రత్తగా ఆలోచించవలసి వుంటుంది, ఇంక, తాలూకా కేంద్రాలున్నాయి. మంత్రిగారు ఎంతసేపూ విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాదు పట్టణాలు చూస్తారు తప్ప పి హెచ్ సెంటర్సులో యిచ్చే మందులు ఎంత? డబ్బు ఎంత? స్టాఫ్ ఎంత వుంది? అనేది చూడరు. సంవత్సరం అంతా కలిపితే, మందులకు 7, 8 వేలు యిస్తారు అక్కడ ఎంత జనాభా వుంటుందో తమకు తెలుసు. లక్షకుపైగా జనాభా వుంటేటప్పుడు మీరు ఏడెనిమిది వేలు శాంక్షన్ యిస్తే మీరు ఏవిధంగా యీ బడ్జెట్‌తో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడగలరని నేను ప్రశ్నిస్తున్నాను. ఇది ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ప్రవేశపెట్టిన బడ్జెటా? లేక మమ్మల్ని యిక్కడ దీనిపై మాట్లాడండి అనడానికి, మేము మాట్లాడుతున్నాం అని చెప్పుకోడానికి, పత్రికలలో పడడానికి యిచ్చిన బడ్జెటా? దీనిని మీరు మరొకమాటు ఆలోచించాలి. మీ మాటల్లోనే చెప్పాలంటే కనీస అవసరాల కార్యక్రమం క్రింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పడకల సంఖ్యను ఎక్కువ చేయడం కూడా జరుగుతున్నది. ఈ విధంగా ఆశ చూపించారు. ఆ క్రిందనే ఏమున్నారో కూడ చదవండి 'అయితే, విధుల కొరత మూలంగా యీ పని మందకొడిగా సాగుతున్నదని' బడ్జెట్‌లో మీరు చెప్పిన దానిలో వుంది. అంటే, మేం ఏం అనుకోవాలి? ముందు చెప్పింది అర్థం చేసుకోవాలా, తరువాత చెప్పింది అర్థం చేసుకోవాలా?

హృదయంలో మాత్రం యిది తప్పు అని వారికి తెలుసు, ఇంక, ఇ.యస్ ఐ. హాస్పిటల్స్ వున్నాయి. ఇవి సెకెండ్ గ్రేడ్ హాస్పిటల్స్ డాక్టర్లు ఎవరూ అక్కడ పని చెయ్యడానికి యిష్టపడరు కానిటరీ ఫెసిలిటీస్ ఏమీ వుండవు. వాటర్ సప్లయ్ వుండదు. ఇవి వర్కర్సుకు సంబంధించినవి, వారి డబ్బు ద్వారా జరిగేది. ఈ హాస్పిటల్స్ పరిస్థితి గురించి తెలుసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే లేబర్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వుంది. ఏ విధమైన అభివృద్ధి కనబడడం లేదు. దీనిని ఇంప్రూవ్ చేయడానికి ఆలోచించినట్లు అనుకోవడానికి కూడా మీ బడ్జెట్‌లో ఏమీ కనబడడంలేదు. మన హాస్పిటల్స్, అందులో పని చేస్తున్న డాక్టర్లు యొక్క-

పరిస్థితికి వస్తే – గత నాలుగవ తారీకు నుంచి జూనియర్ డాక్టర్లు అంతా సమ్మె చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారు ? ప్రభుత్వం ఎంతసేపూ మేము యిచ్చే జీతం పరిపోతుంది, మేమిచ్చే ఫెసిలిటీస్ సరిపోతాయి, ఇతర రాష్ట్రాలలో కంటే యిక్కడ ఏక్కువ యిస్తున్నాం అనే ధోరణిలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇది నిజమే నంటారా ? దయచేసి మంత్రిగారు మధ్యప్రదేశ్‌లో ఎంత యిస్తున్నారో తెలుసుకోమని కోరుతున్నాను. అక్కడ రూ. 550 యిస్తున్నారు : ఉత్తర్ ప్రదేశ్‌లో రూ. 600 యిస్తున్నారు.మనం అప్పుడప్పుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడానికి వెళ్ళే ఢిల్లీ పట్టణంలో రూ 500 యిస్తున్నారు. ఇక్కడ హౌస్ సర్జన్‌కు రూ. 285, పోస్టు గ్రాడ్యుయేట్‌కు రూ 325–375 వరకు యిస్తున్నారు. నిజంగా, అతను వున్న పరిస్థితిలో మేరిచ్చే యీ వేతనం ఎందుకు పని వస్తుందనేది ఆలోచించాలి. వారి కోర్కెలు గురించి మీతో ఎన్నిమాట్లు సంప్రదించారు ? డి. యం. యస్. గారితో, పెక్రెటరీగారితో ఎన్నో మాట్లు సంప్రదించడం జరిగింది. ఎన్ని మాట్లు సంప్రదించినా, మీరు ఒకే పద్ధతిలో చూస్తున్నారు తప్ప, వారి తెలివితేటలు దేశానికి వుపయోగ పడేటట్లు చెయ్యాలని, మనయొక్క వైద్య శాస్త్రం యింప్రూవ్ అయ్యేందుకు చూడాలని గాక, నేను అధికారిని కాబట్టి నేమ చెప్పినట్లుగా మీరు వినాలి అని – యజమాని, బానిస పద్ధతిలో చూస్తున్నారు తప్ప వారి కండిషన్స్ యింప్రూవ్ చేయడానికి మీరు ఎందుకు చూడడం లేదని నేను అడుగుతున్నాను. ఈ రోజున యిది ఇల్లీగల్ సమ్మె అంటున్నారు ఇది ఇల్లీగల్ ఎన్నడూ కాదు. ఎన్ని సార్లు చెప్పుకున్నా వారి కోర్కెలు గురించి, మీరు నిరాకరించినప్పుడు, మీకు వన్ మన్తు నోటీసు యిచ్చారు ; ఆఖరి ఆయుధంగా సమ్మెకు దిగినప్పుడు దానిని మంత్రిగారు మన్నించాలని నేను కోరుతున్నాను. దీనిపై పునరాలోచించాలని నేను కోరుతున్నాను. మంత్రిగారు డాక్టరు కాదు కాబట్టి, వారి కష్టాలు వీరికి తెలియవు, వారి డిమాండ్లు ఏమిటి ? మాకు యిచ్చే స్టయిపెండ్ చాలదు. పెంచండి అంటున్నారు. ఇవ్వడానికి ప్రభుత్వానికి వున్న అభ్యంతరం ఏమిటి ?

రెండవది–యీ హౌస్ సర్జన్లు, పోస్టుగ్రాడ్యుయేట్స్‌లో 2,808 మంది నిరు ద్యోగులుగా వున్నారు. ప్రతి ఆరు నెలలకు కొన్ని వందలమంది చదువు పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు. వారికి ఉద్యోగం గ్యారంటీ లేకపోతే, ఇంక ఎందుకు యీ వైద్య శాస్త్రం ఇక్కడ ఇంజనీర్లకు, డాక్టర్లకు వుద్యోగాలు లేవు. వారికి ఎంత నైపుణ్యం వున్నా, ఎంత అనుభవం వున్నా వారికి ఉద్యోగాలు లేవు. బ్రతకు తెరువు కొరకు అరేబియన్ కంట్రీస్‌కు పోతున్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా యీ పరిస్థితి వుండడం శోచనీయం. స్వాతంత్ర్యం రాకముందు బానిసలాగా బర్మాకు, ఆఫ్రికాకు బతుకు తెరువు కొరకు వంచ పోయేవారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా యింకా అటువంటి పరిస్థితి వుండడం చాలా శోచనీయం అని మనవి చేస్తున్నాము. ఇప్పటి కయినా మంత్రిగారు వారి కోర్కెలను ఆమోదిస్తారని, వారందరికీ ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాము. అలాగే, '74లో యీ పోస్టు గ్రాడ్యుయేట్స్, హౌస్ సర్జన్స్ సమ్మె చేసినప్పుడు మీరు 3½ రూ.లు యిచ్చారు,

ఇంక్రిమెంటుగా. అప్పుడు, దఫదఫాలుగా స్టయిపెండ్ పెంచేట్లుగా చేస్తామని ప్రభుత్వం గ్యారంటీ యిచ్చింది. ఆ గ్యారంటీని అమలు జరపడానికి ఎందుకు వూనుకోలేదు? సమ్మె ఎఫెక్టు కాలేదని మీరు పేపర్ స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇది చాలా విచారకరమైన విషయం. సత్యానికి ఆమడ దూరంలో వున్న అబద్ధమని నేను మనవి జేస్తున్నాను. ఈ రోజున పేషెంట్స్‌ను ఎంత మందిని డిస్‌చార్జ్ చేశారో చెప్పండి. ఎందుకు ఒక్కసారి యింతమంది పేషెంట్స్‌ను డిస్‌చార్జ్ చేశారో చెప్పండి. ఈ సమ్మెను దెబ్బకొట్టడానికి చేసిన ప్రయత్నం అవునా కాదా? ఈ రోజున హాస్పటల్స్‌లో యింజక్షన్స్ ఎవరు యిస్తున్నారు? డాక్టర్స్ యిస్తున్నారా? లేదు. ట్రెయినింగ్ నర్సస్ యిస్తున్నారు. ఇది నిజం అంటారా కాదంటారా? వారు యిచ్చిన స్టేట్‌మెంట్ ఎవరైతే సమ్మె చేస్తున్నారో వారిని నిరుత్సాహపరచడానికి వారి సమ్మెను విచ్ఛినం చేయడానికి వారి న్యాయమైన కోరికలను వ్యతిరేకించే దానికి ప్రయత్నం చేస్తున్నది. ఆ ప్రయత్నం మానుకొని వారి కోరికలను ఆమోదించ మని కోరుతున్నాను. 11-20 a.m.

శ్రీ కె. రాజమల్లు :—పేషెంట్స్ మీద సానుభూతి ఉంటే సమ్మెను విరమించ మనండి.

శ్రీ పి. సన్యాసిరావు :—ఈ క్షణంలో సమ్మె విరమించ డానికి సిద్ధమే. సమ్మె చేయాలని అభిప్రాయం కాదు. వారి న్యాయమైన కోరికలను ఆమోదించండి. సమ్మెను ఈ క్షణమే విరమించడానికి సిద్ధంగా వున్నారు. దయచేసి పలుకు పలకమనండి.

శ్రీ కె. రాజమల్లు :—వారు చెప్పినది చాల న్యాయమైనది. మీరు కూడ చాల న్యాయంగా మాట్లాడుతున్నారు.

శ్రీ పి. సన్యాసిరావు :—న్యాయమైనవని ఒప్పుకున్నారు గదా? అధ్యక్ష, దయచేసి మీరు వారికి చెప్పి వారి మనస్సును శాంతింప చేసి వారి కోరికలను మన్నించేటట్లు చూడమని కోరుతున్నాను. I have so many issues to place before the House. మెడికల్ ఉద్యోగుల విషయంలో సుప్రీం కోర్ట్ తీర్పు మూలంగా ట్రేడ్ యూనియన్‌గా గుర్తించ కూడదని అన్నారు. కేంద్ర ప్రభుత్వమే మన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మెమొ పంపించడం జరిగింది. We should therefore request the State Government to continue dealing with them without insisting upon converting themselves into service Association so that the department concerned could continue the dialoge with them. అవి వారికి యిచ్చారు. వారుచదివే ఉంటారు. ఎమర్జెన్సి రావడంతో అధికారులకు ఎంత పవర్ వచ్చినదో మామంత్రిగారికికూడ అంతఎమర్జెన్సిపవర్ రావడం జరిగింది. వారిని ట్రేడ్ యూనియన్ క్రింద చూడకూడదని ఎసోసియేషన్ క్రింద గుర్తించి మొత్తం వర్కర్స్ అందరికి ఎమర్జెన్సి రూల్ పెట్టడానికి ప్రయత్నం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అలా చేయకూడదు. ఈరోజు దేశంలో ఎమర్జెన్సి తుర్వియోగం చేయబట్టే దేశంలో అరాజకం పెరగడానికి అవకాశం కలిగింది. వాడు ఒక రాజకీయవేత్తగా, మహామంత్రిగా యిలాంటి [illegible] మొత్తం

పేలాది మంది ఉద్యోగులకు యిబ్బంది కలిగించే పరిస్థితి మంచిదికాదని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. జనరల్‌గా వాళ్ళు కోరిన కోరికల మీద 1969 నుంచి అనేకపార్లు చెపుతున్నారు. డాక్టర్లు తమ యిళ్లలో వర్క్‌ర్స్‌చే పని చేయిస్తారు. ఎమర్జెన్సీ ఏమి ఆయిందో దేవునికే ఎరుక. రిస్క్ ఎలవెన్సు యివ్వమని కోరారు. రిస్క్ ఎలవెన్స్ రిస్క్‌గానే వున్నది గాని యిచ్చే పరిస్థితి లేదు. టి. బి. హాస్పటల్, కలరా, యితర రకాలైన పనులలోకి తీసుకొనేటప్పుడు రిస్క్ ఎలవెన్స్ యివ్వమని కోరడం జరిగింది వాషింగ్ ఎలవెన్స్ అని అడిగారు. క్వార్టర్స్ రిపేర్స్ లేక పోవడం వల్ల శిధిలావస్థలో వున్నాయి. వాటిని రిపేర్ చేయించమని వారు కోరారు. బెడ్స్ సంఖ్య తగ్గిపోతున్నది. ఆ బెడ్స్‌ను భర్తీ చేయడానికి ప్రభుత్వం పూనుకోవడం లేదు. అవుట్ పేషంట్స్ సంఖ్య పెరిగిపోవడం మూలంగా అనేకమంది కావలసి ఉంటుంది. పేషెంట్స్ సంఖ్య పెరుగుతూ ఉన్నది. వారిని ట్రీట్ చేస్తే వారి సంఖ్య తరిగిపోవడం మూలంగా హాస్పటల్ యిప్పుడులు కలుగుతున్నాయి. స్టాఫ్‌ను, డాక్టర్స్‌ను గాని నర్సెస్‌ను గాని తప్పకుండా పెంచేటట్లు చూడాలి. ఎక్కడైనా గవర్నమెంట్ చెప్పేది రోజుకు 8 గంటలు కంపెనీ అదనంగా పని చేయకూడదు అని, అదనంగా చేసినట్లయితే ఓవర్ టైమ్ ఎలవెన్స్ యివ్వాలని యిండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్ట్ రూల్స్‌లో వున్నది. భారతదేశం నుంచి బ్రిటిష్‌వాడు పోయినా యింకా ఆ అలవాటు మన స్వతంత్ర ప్రభుత్వానికి ఆ అలవాట్లే వున్నాయి. 12 గంటలు పని చేయిస్తున్నారు. వారికి యిచ్చే ఎలవెన్స్ మాట ఏమిటి ? ఈరోజున ఉద్యోగాలు లేవని డాక్టర్స్‌ను బైటికి పంపుతున్నారు. స్వతంత్రం వచ్చినా పని దొరకడం లేదు. పనిలేదు, టీ త్యాగుతామ పావలా యివ్వండి అని అడుక్కుంటివే దుర్గతి ఉండకుండా చేయాలి. 8 షిప్టు పెట్టినట్లయితే కొంతమందికి పని వారికి, డాక్టర్స్‌కు పని ఉండడానికి అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12 గంటలు పనిచేసే విధానాన్ని లేకుండా చేయడం మంచిది 8 గంటలు డ్యూటీని అమలు జరిపేటట్లు చూడమని కోరుతున్నాము.

డా. వి. చక్రధరరావు (విజయవాడ) :—అధ్యక్ష, ఆరోగ్య శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన వద్దు రు. 72,16,83,000 లు నేను బలపరుస్తూ కొన్ని సూచనలు తమ ద్వారా చేయదలచుకొన్నాను. ఈరోజు చాల మంది సభ్యులు చెపుతూ ఆరోగ్య శాఖ అభివృద్ధి చెందడంలేదు అన్నారు. ఇందులో ఎటువంటి మార్పులు రాలేదనేది పొరపాటు. రాజమల్లుగారు తీసుకొన్న తరువాత చాల యింప్రూవ్‌మెంట్స్ జరిగినాయి. కొన్ని క్రొత్త హాస్పటల్స్ కూడ వచ్చినాయి. వైద్యుల సంఖ్య చాల పెరిగింది. ఒక గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్రంలో క్వాకరి చాల పెరిగి పోయిందని చెప్పారు. ఈ రాష్ట్రంలోనే కాదు. ఇండియాలో అన్ని రాష్ట్రాలలో క్వాకరి ఉండడం గాక, బ్రిటన్ అండ్ అమెరికా వంటి దేశాలలో కూడ క్వాకరి వున్నది. మన దగ్గర నుంచి పోయిన డిగ్రీగల వైద్యులు వైద్యం చేయలేక ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, సాంఘికాభివృద్ధి డిపార్ట్‌మెంట్ పెట్టుకొని తీసుకొన్నారు. ఉద్యోగాలు దొరుకుతున్నాయి. అక్కడ వైద్యం చేయడానికి విరామ కొంది, ఆ రాష్ట్రంలో

ఎటువంటి పొరపాటు జరిగినా ఎటువంటి అవమానకరమైన విషాదగాథ జరుగుతుందోనని భయపడే పరిస్థితి వున్నది. ఇండియాలో 100 సంవత్సరాల క్రితం వచ్చి ఎలాంటి డిగ్రీ లేకుండా డెంటిస్టుగా పనిచేస్తూ పురాతనమైన వైద్య వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారు ఆటువంటి సందర్భంలో 20 సంవత్సరాల నుంచి ఏ డిగ్రీ లేనివారు వైద్య వృత్తిలో ప్రొఫెషనల్‌గా ఉంటూ ప్రభుత్వం డ్రగ్‌యాక్ట్ తీసుకురాకముందు మాకు ఏదైనా రిలీఫ్ కలిగించాలని పదేపదే అడుగుతున్నారు. ఆటువంటి సందర్భంలో ప్రభుత్వం ఏదైనా ఒక యాక్ట్ తీసుకువచ్చేటప్పుడు ఆ వృత్తిలో ఉన్నవారి మీద ఆక్షేపణలు పెట్టేటప్పుడు వారికి రిలీఫ్ కలిగించాలా లేదా అని అడుగుతున్నాను. 1966 లో 68 లో భోపాల్‌లో సెంట్రల్ హెల్త్ కౌన్సిల్ మీటింగ్ జరిగినప్పుడు కూడ ఈ వైద్యులను గుర్తించి క్వాకరి ఆపు చేయాలని నిర్ణయం తీసుకోబడింది. 11-30 a.m.
పది సంవత్సరాలు గడిచినప్పటికి ఈ నిర్ణయం ఇంతవరకు అమలు జరుగలేదు. దినదినం క్వాకరీ దేశంలో పెరిగిపోతూనే వుంది. దీనిని యింకా పెరుగకుండా చేయడానికి యు. పి. లోను, పంజాబులోను, హర్యానాలోను, రాజస్థాన్ లోను ఇండియన్ మెడిసిన్‌లో ప్రాక్టిషనర్సుగా రిజిష్టరైన వారికి గుర్తింపు వచ్చేటట్లు చేసారు. కొన్ని సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఉంటున్న వారికి రిజిస్ట్రేషన్ ఇచ్చి గుర్తింపు కలిగేటట్లు చేసారు. ఆంధ్రా ప్రదేశ్‌లో కూడా ఇదే విధంగా అర్థించారు. ఒక టెక్నికల్ కమిటీని వేసారు. వారి రికమెండేషన్సు వచ్చినప్పటికి వాటిని అమలు చేయకుండా మరొక ఎక్స్‌పరు కమిటీకి రిఫర్ చేయడం న్యాయమైన విషయమా అని అడుగుతున్నాను. మొదటి కమిటీలో ఇండియన్ మెడికల్ కౌన్సిలు సభ్యులు కూడా ఉన్నారు. మాకు ఉద్యోగం గ్యారంటీ కావాలని ఈ రోజున జూనియర్ డాక్టర్లు అడుగుతున్నారు. అందుకే మనం చదువుకుంటుంటే దేశంలో ఏ పరిస్థితి ఏర్పడుతుందో ఆలోచించాలి. ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసరు కాని రివెన్యూ అధికారి కాని పోలీ జాగాలలో ఎటువంటి హాని సంవత్సరాల తరబడి ప్రవేటు ప్రాక్టీసు చేస్తున్న వారున్నారు. వారు ఆ విధంగా పేద చేస్తున్నారంటే నమ్ముతారా? డెవలప్ అయిన విజాగాపట్టు జిల్లాలో నా నియోజకవర్గంలో ఎల్లమ్మ గుంట అనే గ్రామంలో పాస్పిక్యూట్ చేయడానికి ఫారెస్టు ఆఫీసరు తప్ప ఎవరూ ఎప్పుడూ రాలేదని చెప్పారు. ఇవన్నీ చూడకుండా జీతాలు మాత్రం కావాలంటే గౌరవ ప్రదమా? పబ్లిక్ సర్వీసు కమీషను నుంచి సెలక్టు అవ డిప్యూటీ కలెక్టర్లకు ఎక్సైజు సూపరింటెండెంట్లకు పేల్స్ టాక్స్ ఆఫీసర్లకు ఎన్నెన్ని సౌకర్యాలు కలిగిస్తున్నారు? ఐదు సంవత్సరాలు డాక్టరీ చదివిన తరువాత ఉద్యోగాలు వచ్చిన తరువాత కూడా విరాళ చెందుతున్నారు. డి.ఐ.జి.కి రూ. 1600-2000 ల పేస్కేలు ఇచ్చేటప్పుడు డైరెక్టర్, మెడికల్ సర్వీసెస్‌కు రూ. 1600 లు మాత్రమే ఇవ్వడం న్యాయమా? ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లకు కలుగచేస్తున్న సౌకర్యాలు ఏమిటి? డాక్టర్లకు ఉన్న ప్రమోషన్లు కొద్ది. అందులో కూడా జీతాలు తక్కువగా ఉన్నాయి. ఈ రోజున ప్రాక్టీసు చేస్తున్న వారిలో అర్హత కలవారిని గుర్తించి రిజిస్ట్రేషను చేసుకోవాలి. ఆ విధంగా క్వాకరీని క్లోజ్ చేయవలసి ఉంటుంది. ఇది చాలా అవసరం. ప్రతి జిల్లా హాస్పటలును అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఎంత కాలంనాటో విజాగాపట్టు హెడ్ క్వార్టర్సు హాస్పటలును 200

బెడ్ హాస్పటలు చేస్తామని అంటున్నారు. పోయిన సంవత్సరం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ సంవత్సరం బడ్జెటులో పెడతామని అన్నారు. ఇంతవరకు ఎక్కడా కనిపించడంలేదు. ఇది చేయవలసిన అవసరం ఉంది. లోకల్ హాస్పటల్సుకు ఎడ్వైజరీ కమిటీలను వేసేటప్పుడు ఆ ప్రాంతానికి సంబంధించిన శాసనసభ్యులను కూడా అందులో చేర్చినట్లయితే సరైన ప్రాతినిద్యం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ విషయం మంత్రిగారికి తెలిపినప్పటికి చర్యతీసుకోలేదు. విజామాబాదు హాస్పటలులో రాత్రి ఒకే మెడికల్ ఆఫీసరు చూడవలసి వస్తున్నది. ఎన్నో యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. సర్జరీ అవసరం కావచ్చు. ఇంకా ఏమైనా కావచ్చు. తెలంగాణా ముఖ్యమైన పట్టణం నిజామాబాదు, 130 వేల జనాభా ఉన్న పట్టణం కనుక అక్కడ మూడు షిప్టులను పెట్టి కాజుయాలిటీ వార్డును కూడా ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. నిజామాబాదు పట్టణంలో దాదాపు 25శాతం ముస్లిములు, మైనార్టీ ప్రజలున్నారు. అక్కడ హాస్పటలులో ఒక మేల్ డాక్టరును గైనికాలజిస్టుగా వేసినారు. అట్లా కాకుండా అక్కడ ఒక లేడీ గైనికాలజిస్టును వేసినట్లయితే సౌకర్యంగా ఉంటుంది. ప్రతి హెడ్ క్వార్టర్సు హాస్పటలులోను వేయింగ్ వార్డు ఏర్పాటు చేసారు కాని తగిన స్టాఫ్ ఇవ్వలేదు. అవసరమైతే చార్జి పెంచి ఐనా తగిన సౌకర్యాలు ఇవ్వండి. టీడీ కార్మికులు పెచ్చుగా ఆ బిల్లులో ఉన్నారు. ఒక నిజామాబాదులోనే 30 వేలమంది వరకు ఉన్నారు. పొగాకులో పనిచేసే వారికి టిబి వచ్చే అవకాశం ఉంది. అందువల్ల నిజామాబాదులో టి.బి. సానిటోరియం చాలా అవసరంగా ఉంది. వికారాబాదు ఉన్న సానిటోరియంలో సీట్లు దొరకడం లేదు. అక్కడ ఒక టి.బి. సానిటోరియం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వికారాబాదు సానిటోరియంలో థోరాపిక్ సర్జను లేడు. వారానికి ఒకసారి హైదరాబాదు సానిటోరియం నుంచి వస్తుంటారు. థారాపిక్ సర్జను లేకపోతే టిబి సానిటోరియం ఏమిటి? హోమియోపతి విషయం. ప్రతి సంవత్సరం 200 మంది డాక్టర్లు తయారై వస్తున్నారు. 40 బెడ్ల హాస్పటలు, రెండు కాలేజీలు ఉన్నాయి. వీరందరు ట్రెయినింగ్ పోవాలంటే ఎటువంటి అవకాశాలు లేవు. హౌస్ సర్జను చేసేటప్పుడు యునాని, ఆయుర్వేద వారికి స్టయిపెండ్లు ఇస్తున్నారు. హోమియోపతి వారు ఏమి అన్యాయం చేసారు? వారికికూడా ఇవ్వాలి. హోమియోపతిపై ఖర్చు చేసేది చాలాతక్కువగా ఉంది. ప్రతి జిల్లాలోను హోమియోపతి హాస్పటలు ఏర్పాటు చేసే విషయమ్మకు ఉద్యోగాలు దొరుకుతాయి. ప్రజలకు వైద్య సౌకర్యం అందుబాటులోనికి వస్తుంది. ప్రస్తుతానికి కొన్ని జిల్లాలోనైనా ఏర్పాటు చేసినట్లయితే హోమియోపతి అభివృద్ధి చెందడానికి ఆ వైద్యానికి కొంత విలువ రావడానికి వీలుంటుంది. వర్ని బ్లాకులో ఒక హాస్పటలు ఉంది. దానిని అప్‌గ్రేడ్ చేయడానికి రెగ్యులర్ హాస్పటలు చేయడానికి మంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. నిజామాబాదు తాలూకా ఒకే బ్లాకు. బ్లాకు హాస్పటలును మరొక చోటికి తరలించకుండా మందప్ప, మొకుకూరు, వంటి వేరు మూడు చోట్లలో ఎక్కడకో ఒక చోటికి వెలేట్లుమాడాంచి కోరుతున్నాము. తిరుమలిలోను కర్నూలులోను పి.జి సెంటర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. కాని తెలంగాణాలో పెద్ద పట్టణమైన వరంగల్లు వంగలి? వరంగల్లులో పి.జి.

పెంచిరమ ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను. గూడుసు సర్జన్లకు జూనియర్ డాక్టర్లకు కొంత స్టయిపెండు పెంచుతూ స్టర్శియికను తొందరగా ఆపుచేయించి వైద్యవృత్తిని వారు తీసుకు ప్రోత్సహించేలా చూడాలని మనవి చేస్తున్నాను. నిజామాబాదు హెడ్‌క్వార్టర్స్ హాస్పటల్‌లో గైనిక్ వార్డుకి ఒక లేడి డాక్టరును, ఇచ్చి ఇంకో కాజువాలిటీ వార్డు తెరవాలి. 12 సంవత్సరాల నుంచి ఉన్న ఏంబులెన్సు స్థానంలో ఇంకొక ఏంబులెన్సు కావాలని కోరితే దాని బదులు 14 సంవత్సరాల నుంచి ఉన్న ఇంకో ఏంబులెన్సుకి పాలిష్ కొట్టి అక్కడకు పంపించారు. ఆ హాస్పటల్‌కి ఎల్లాట్ అయినది వేరే హాస్పటల్‌కి పంపించుకున్నారు. దానికి నేను రిప్రజెంటు చేసినా ఆది రాలేదు. అక్కడ ఎక్సిడెంట్సు చాల ఉన్నాయి. ఏంబులెన్సు చాల అవసరము. కొత్త ఏంబులెన్సు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదములు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను. 11-40 a.m.

(Mr. Deputy Speaker in the Chair)

